

29వ డివిజన్‌లో ఉదయాన్నే పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్



చాయ్ రుచిని ఆస్వాదిస్తూ..

# పలకరిస్తూ.. పథకాలు వివరిస్తూ..

- 'ఖని'బస్టాండ్ కాలనీలో 'కోరుకంటి' ప్రచారం

కోల్‌సిటీ, అక్టోబర్ 29: ప్రజా అంకిత యాత్రలతో రోజంతా క్షణం తీరిక లేకుండా నియోజకవర్గంలో కలియదిరుగుతున్న రామగుండం అసెంబ్లీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ఆదివారం తెల్లవారు జామునే ప్రజాక్షేత్రంలోకి వెళ్లారు. 29వ డివిజన్ పరిధి బస్టాండ్ ఏరియాలో పాదయాత్ర చేశారు. ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ... కొత్త పథకాలను వివరించారు. ఇంటింటికీ, ప్రతి షాపునకు వెళ్లి నవ్వుతూ అందరిని ఆప్యాయంగా పలకరించారు. బస్టాండ్‌లోని ఓ టిఫిన్ సెంటర్‌కు వెళ్లి స్వయంగా తానే పూరీలు కాలుస్తూ ఆకట్టుకున్నారు. మధ్యలో స్థానికులతో కలిసి కాసేపు గరం చాయ్ ఆస్వాదించాడు. మళ్లీ అదే ఉత్సాహంతో నడకను సాగించారు. ఆ డివిజన్ మొత్తం కలియదిరుగుతూ సీఎం కేసీఆర్ అమలుచేయబోయే బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో గురించి అందరికీ వివరించారు.

# బీఆర్‌ఎస్ గెలుపుతో మహిళా శక్తిని చాటాలి

- కేసీఆర్ పాలనలో సంక్షేమం.. అభివృద్ధి
- బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి



మాట్లాడుతున్న మూల విజయారెడ్డి

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 29 :సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపుతో మహిళాశక్తిని చాటాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి మూల విజయారెడ్డి పిలుపునిచ్చారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో మహిళా విభాగం పట్టణ ముఖ్య కార్యకర్తలతో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నడుస్తుందన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదన్నారు. అలాంటి సీఎం కేసీఆర్‌కు మహిళలు అండగా నిలవాలన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి బహుమతిగా ఇవ్వాలని కోరారు. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌లాంటి పథకాలు ప్రవేశపెట్టి తోడుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. మరోసారి కేసీఆర్‌ను గెలిపించుకునేలా మహిళా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసేలా చైతన్యపరచాలన్నారు. ఎన్నికలకు మరో 30రోజుల గడువు ఉందని ఏ మాత్రం నిర్లక్ష్యం వహించవద్దన్నారు. రామగుండంలో చందర్‌ను గెలిపించుకుంటే నియోజక వర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని కేటీఆర్ పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. నియోజక వర్గం అభివృద్ధి చెందాలన్నా, మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్నా చందర్‌ని గెలిపించుకోవాలన్నారు. పట్టణ అధ్యక్షుడు మేడి సదానం దం, మహిళా అధ్యక్షురాలు విజయ, కార్పొరేటర్లు బాదే అంజలీదేవీ, సాగంటి శంకర్, మందల కిషన్ రెడ్డి, నాగమణి, ముద్దసాని సంధ్యారెడ్డి, కుమార్‌నాయక్ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ సైకిల్ ప్రచార రథాలు ప్రారంభం

గోదావరిఖని, అక్టోబర్ 29: రామగుండంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని చౌరస్తాలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తోట వేణు రూపొందించిన పార్టీ సైకిల్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నారని అన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుక ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# అప్పన్నపేటలో ఉచిత డయాబెటిస్ క్యాంప్



వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 29: పెద్దపల్లి మండలం అప్పన్నపేటలో లయన్స్‌క్లబ్ ఆఫ్‌పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో ఆదివారంఉచిత డయాబెటిస్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 67 మందికి షుగర్ పరీక్షలు చేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి పలు జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ డాక్టర్ అశోక్‌కుమార్, కార్యదర్శి పిట్ట వెంకటేష్, కోశాధికారి అతీఫ్ పాల్గొన్నారు.

# టౌన్‌షిప్‌లో వైభవంగా లక్ష్మీపూజ

జ్యోతినగర్, అక్టోబర్ 29: శరద్ పౌర్ణమి (కోజాగిరి) వ్రతం సందర్భంగా ఎన్టీపీసీ యాజమాన్యం శనివారం రాత్రి ఎన్టీపీసీలో లక్ష్మీపూజను వైభవంగా నిర్వహించింది. టౌన్‌షిప్‌లోని చాచా నెహ్రూ పార్కులో ఏర్పాటు చేసిన లక్ష్మీ అమ్మవారి విగ్రహానికి సంప్రదాయ పద్ధతిలో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్టీపీసీ సీజీఎం కేధార్ రంజన్‌పాండు హాజరయ్యారు. అష్టైశ్వర్యాలతో విజయం సిద్ధించాలని లక్ష్మీ అమ్మవారికి సీజీఎం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ ఎన్టీపీసీ మెయింటెన్సీ జీఎం ఏసీ ఠాగూర్, ప్రాజెక్టు జీఎం అనుపమ్ ముఖర్జీ, ఆపరేషన్ జీఎం కేసీ సింఘురాయ్, ఏజీఎం హెచ్‌ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్, దీప్తి మహిళా సమితి సభ్యులు, ఉన్నతాధికారులు ఉన్నారు.

# ఆధారాలు చూపితే జప్తు చేసిన సొమ్ము విడుదల

పెద్దపల్లి, అక్టోబర్29: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జప్తు చేసిన సొమ్ముకు తగిన ఆధారాలు చూపిస్తే విడుదల చేస్తామని పెద్దపల్లి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం నగదు రూ. 94, 63 860 నగదు జప్తు చేశామని పేర్కొన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సమర్పించిన ఆధారాలను పరిశీలించి జప్తు చేసిన నగదు నుంచి రూ. 89 , 49, 850 విడుదల చేసినట్లు వెల్లడించారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 34 .45లక్షలు నగదు జప్తు కాగా, పూర్తి నగదు విడుదల చేశామని, మంథని నియోజ కవర్గంలో రూ. 40,33, 860 జప్తు కాగా, రూ. 36,69, 850 విడుదల చేశామని వివరించారు. రూ. 3,64,010 నగదు, 30 డీజే బాక్స్‌లకు ఎలాంటి అప్పీల్ జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరకు రానందున రిలీజ్ చేయలేదని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 19. 85లక్షలు జప్తు చేయగా, రూ. 18. 35లక్షలు విడుదల చేశామని పేర్కొన్నారు. రూ. 1. 50 లక్షలకు ఎలాంటి అప్పీల్ ఇప్పటి వరకు రానందున రిలీజ్ చేయలేదని వివరించారు. జిల్లాలో మొత్తం రూ. 5, 14, 010 నగదు విడుదలకు ఇప్పటి వరకు ఎలాంటి అప్పీల్ జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరకు రాలేదని వెల్లడించారు.

# మూడోసారి దాసరిని ఆశీర్వదించాలి



ప్రచారం చేస్తున్న నాయకులు

జూలపల్లి, అక్టోబర్ 29 : పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కుమ్మరికుంట, పెద్దాపూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలకు మోసపోతే తెలంగాణ ఆగమైతదని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి చెందడానికి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని తెలిపారు. ఇక్కడ ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్యసాగర్, నాయకులు తొగరు శ్రీనివాస్, పూరెల్లి గంగయ్య, కొత్త శ్రీధర్, కొండపెల్లి కృష్ణమూర్తి, కంకణాల వెంకటేశ్, జేకే శేఖర్‌యాదవ్, ఉయ్యాల వెంకటేశ్, దాడి నాగరాజు, కల్లెపెల్లి అంజయ్య పాల్గొన్నారు.

# ఉద్యమనేత కేసీఆర్ వెంటే మేమంతా..



ప్రతిజ్ఞ చేస్తున్న రఘువీర్‌సింగ్, కొత్త ఓటర్లు

జూలపల్లి, అక్టోబర్ 29: తెలంగాణ ఉద్యమనేత, ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే తామంతా ఉంటామని కొత్త ఓటర్లు ప్రతిజ్ఞ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మంది యువకులు, కొత్త ఓటర్లు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ మూడోసారి కేసీఆర్ అధికారం చేపట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్‌రెడ్డిని మూడోసారి గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ఇక్కడ ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్‌రెడ్డి, నాయకులు లాల్‌మహ్మద్, పాలవేని సతీశ్, తొంటి రాజేశం, లంక తిరుపతి, సంకెండ్ల లక్ష్మణ్, అంకూస్, గంగిపెల్లి శ్రీనివాస్, మేర శ్రీనివాస్, పెద్ది భరత్, తాజొద్దీన్, తుమ్మ సత్యం పాల్గొన్నారు.